విశాలాంధ్ర

విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

కేంద్ర బలగాల శాంతి కవాతు

విశాలాంధ్ర-కృత్తివెన్ను: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్థానిక పోలీసులతో కలిసి కేంద్ర బలగాలు 216 జాతీయ రహదారిపై కవాతు నిర్వహించారు. గురువారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో 2016 జాతి రహదారిపై లక్ష్మీపురం నుండి లాకు వరకు అలాగే పోడు, ఒర్లగొందితిప్ప, మాట్లం, పల్లిపాలెం గ్రామంలోనూ కేంద్ర బలగాలు శాంతి భద్రతుల కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎన్నికలలో ప్రజలు ఎటువంటి నియమావళి పాటించాలని పోలీసులు అవగాహన కల్పించారు. ప్రజలలో శాంతిభద్రతలపై అవగాహన కల్పించేందుకు ఈ కవాతు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఎన్నికల సమయంలో స్థానికంగా గ్రామాలలో ఎటువంటి అలజడి సృష్టించకుండా, వదంతులు నమ్మకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఇటువంటి చర్యలు ఉపయోగపడతాయని పోలీసులు తెలిపారు. పెడన సీఐ నాగేంద్ర ప్రసాద్ స్థానిక ఎస్సై కే నాగరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

31 వరకే ధాన్యం కొనుగోళ్లు

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం: రైతు భరోసా కేంద్రాల్లో ఈ నెల 31వ తేదీ వరకు ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులు ఈ విషయాన్ని సద్వినియోగపరుచుకోవాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ 2023-24 ఖరీఫ్ పంట కాలంలో కృష్ణా జిల్లాలో ఇప్పటివరకు 55,562 మంది రైతుల నుండి రు.1070.07 కోట్ల విలువైన 4,88,590 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఈనెలాఖరు వరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశారని, ఈనెల 31వ తేదీ తర్వాత రైతు భరోసా కేంద్రాలను మూసివేస్తారని తెలిపారు. కొన్నిచోట్ల ఇంకా కుప్పల మీద ఉన్న పైరును నూర్చి వెంటనే ఆర్బికేలకు పంపించే విధంగా గన్ని బ్యాగులు రెడీగా ఉన్నాయని, కావున జిల్లాలోని రైతులందరూ తాము పండించిన ధాన్యం ఈ నెలాఖరులోగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించవచ్చని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు.

ఏప్రిల్ 31 వరకు ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : జిల్లాలో ఖరీఫ్ సీజన్లో పండించిన దాన్యాన్నిఏప్రిల్ 31 వరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ధాన్యంనూర్పిడిలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, మార్చి నెలాఖరుతో ధాన్యం కొనుగోలుఆపివేస్తారని వార్తలు రావటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు నిలిపివేస్తే నూర్పిడి చేసిన ధాన్యాన్ని ఎవరికి అమ్ముకోవాలో అర్థం కాక రైతుల అయోమయి పరిస్థితి ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఇంకా నూర్పిడి చేయని కుప్పలు చాలా ఉన్నాయని, ఆ ధాన్యాన్ని కూడాప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ నెల వరకు చివరి వరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావలసిన గోనె సంచులు, రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వ మే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

బైక్‌ల దొంగ అరెస్ట్

రూ.20 లక్షల విలువచేసే 37 ద్విచక్ర వాహనాలు స్వాధీనం : ఎస్పీ నయీం

విశాలాంధ్ర-ఉయ్యూరు: అంతర్ జిల్లాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ ను తోట్లవల్లూరు పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఈకేసు వివరాలను వెల్లడించారు. విలాసాలకు అలవాటు పడిన యనమలకుదురు సాయిబాబా గుడి వద్ద కు చెందిన బడుగు సుబ్బారావు కృష్ణ, గుంటూరు, బాపట్ల, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలలోని సుమారు 18 పోలీస్ స్టేషన్ పరిధిలో 37 ద్విచక్ర వాహనాలను దొంగతనం చేశాడని వీటి విలువ 20 లక్షలు ఉంటుందని నయీం అస్మి అన్నారు. స్థానిక కరకట్ట పై వాహనాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తుండగా, సుబ్బారావు అనుమానాస్పదంగా ఒక ద్విచక్ర వాహనంపై వెలుతూ పోలీసులను చూడగానే పారిపోవడానికి ప్రయత్నించగా అతడిని వెంటాడి పట్టుకుని విచారణ చేసినట్టు ఆయన తెలిపారు. దొంగిలించిన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, ముద్దాయిని రిమాండ్ నిమిత్తం ఉయ్యూరు లోని 10వ అదనపు మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్టు గుడివాడ డిఎస్పీ శ్రీకాంత్ తెలిపారు. పమిడిముక్కల సీఐ ఎం కిషోర్ బాబు, తోట్లవల్లూరు ఎస్సై విశ్వనాథ్ లను ఈకేసు లో పనిచేసిన సిబ్బందిని నయీం అస్మి అభినందించారు.

సీనియర్ కమ్యూనిస్టు 'నాగేశ్వరరావు' మృతి

విశాలాంధ్ర- ఉయ్యూరు: కంకిపాడుకు చెందిన సీనియర్ కమ్యూనిస్టు నేత, దాకారపు నాగేశ్వరరావు (92) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. దిగ్గజనేత పుచ్చలపల్లి సుందరయ్య సహచరుడుగా నాగేశ్వరరావు పనిచేశారు. రైతుసమస్యలపై, పలు ఉద్యమాల్లో 'కీలకంగా' పనిచేశారు. చిన్నతనం నుంచే కమ్యూనిజంపై ఆసక్తితో కమ్యూనిస్టుగా ప్రజా సమస్యలపై పోరాడి మంచిపేరు తెచ్చుకున్నారు. నాగేశ్వరరావు మృతికి సీపీఐ జిల్లా కార్యదర్శి టి తాతయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరశింహరావు, సీనీయర్ నేతలు మేరుగ విజయ్‌కుమార్, పోతురాజు నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. సీపీఎం నేతలు పంచకర్ల రంగారావు, హరిబాబులు నాగేశ్వరరావు మృతదేహం వద్ద నివాళులు అర్పించారు.

రాజకీయ పరిస్థితులపై చర్చ

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసేన పార్టీ నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు. గురువారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనిదెల నాగబాబుతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ స్థితిగతులను గురించి చర్చించారు. ఈ చర్చలో పలు అంశాలను లేవనెత్తినట్లుగా గుడివాక తెలిపారు.

సాంకేతిక విద్యను అభ్యసిస్తే విస్తృత ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న యువతకు విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఎల్.ఎస్.ఎస్ కార్పోరేట్ సర్వీసు ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి, చైర్మన్ ఎస్ మహ్మద్ అస్లాం అన్నారు. గురువారం దివిసీమ పాలిటెక్నిక్ కళాశాలలో ఎల్.ఎమ్.ఎస్ కార్పోరేట్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో 50 మందికి పైగా యువతను సెలక్ట్ చేయగా తల్లిదండ్రులు ఆలోచించి చెబుతామని అన్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ వేణు ధీక్షిత్‌లు చెప్పారు. ఈ సందర్భంగా మహ్మద్ ఇస్లాం మాట్లాడుతూ అత్యుత్తమ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించడమే ధ్యేయంగా యువత పురోగమించాలని అవకాశాలను అందుకుంటూ ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు.

ఎన్వీ రమణను కలిసిన తెలుగు మహిళా నాయకురాలు సాయి కళ్యాణి

విశాలాంధ్ర-గన్నవరం : బాపులపాడు మండలం, బొమ్ములూరు గ్రామానికి గురువారం విచ్చేసిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కళ్యాణి, తనయుడు శోభన్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం, గ్రామంలో ఉన్న రామాలయం, ఆంజనేయస్వామి దేవాలయాల్లో జస్టిస్ రమణ నిర్వహించిన ప్రత్యేక పూజలో సాయి కళ్యాణి కుటుంబ సభ్యులు, ప్రముఖులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్వీరమణను ఘనంగా సత్కరించారు.

గుడివాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొడాలి హరనాద్ ఎన్నిక



విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా కొడాలి హరనాద్ సమీపం అభ్యర్థి శ్రీనివాసరావుపై 79 ఓట్ల అధికంతో గెలుపొందారు. గురువారం స్థానిక పాత కోర్టు భవనం సముదాయంలో జరిగిన బార్ అసోసియేసన్ ఎన్నికలను ఎలక్షణన్ అధికారిగా పి.బాజీషరీఫ్‌ఖాన్ వ్యహరించారు. ఈ ఎన్నికల్ల అధ్యక్షుడిగా కొడాలి హరినాద్, టి.శ్రీనివాసరావుపై 73ఓట్లతో, ఉపాధ్యక్షుడిగా బొల్లవరపు అజయ్‌బాబు ఎండి రఫీపై 23ఓట్లతో, జనరల్ సెక్రటరీగా ఎం. నటరాజు 5ఓట్ల మేజర్టీతో మండవ రాజేష్‌పై గెలుపొందినట్లు ఎన్నికల అధికారి పి.బాజీషరీఫ్‌ఖాన్ తెలిపారు. ట్రజరీగా కె.విప్రకాష్ వివిధ సెక్రటరీలుగా సిహెచ్ కుటుంబరావు, ఎన్.సాంబశివరావు, ఎం.రాజేష్‌లు సభ్యులుగా పలువురు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వైయస్సార్ హెల్త్ క్లినిక్‌లు తనిఖీ

విశాలాంధ్ర-కూచిపూడి : ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐ సి ఎం ఆర్ టి బి టెస్టింగ్ టీం)(న్యూఢిల్లీ) అధికారులు గురువారం మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని కూచిపూడి, పెదపూడి, అయ్యంకి సచివాలయాలలోనివైయస్సార్ హెల్త్ క్లినిక్.లలోషుగర్ , బిపి, బరువు తక్కువ రూములకు, అధికంగా దగ్గు వచ్చే రోగులను, చైన్ స్మోకర్స్ అవగాహన కల్పించారు. అలాగే రోగులకు స్క్రీనింగ్ చేసి కళ్ళె రక్తం,శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించేందుకు నిక్షిప్తం చేశారు. అదేవిధంగా రెడీమేడ్ ఎక్స్.రేపరికరాలద్వారా ఎక్స్రేలు తీశారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఎం ఆర్ శాస్త్రవేత్తలు డాక్టర్ కే వెంకటేష్, డాక్టర్ ఎస్ శంకర్, అడిషనల్ డీ.ఎం.హెచ్.ఓ. అంబటి వెంకటరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష, పి. హెచ్. సి వైద్యాధికారి డాక్టర్ ఎం వేదరాజ్ , సిహెచ్ఓ డి శంకరరావు, హెల్త్ సూపర్వైజర్ బి విజయ్ కుమార్, కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షునిగానున్నఆరోగ్య కార్యకర్త కె. రామాంజనేయులు, సిహెచ్‌ఓలు కే దివ్య, టీ కమల, డి సంధ్య, చల్లపల్లి టీవీ సూపర్వైజర్స్ రాజేష్, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు ఈ మూడు సచివాలయాలలో61 మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించారు. అలాగే నిడుమోలు పీహెచ్ లో డాక్టర్ సాయి కిరణ్ పర్యవేక్షణలో మూడు సచివాలయాలలోని వైయస్సార్ హెల్త్ క్లినిక్ లలో పరీక్షలు నిర్వహించారు.

న్యాయవాద సంఘ అధ్యక్షుడిగా అశోక్

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్: మచిలీపట్నం న్యాయవాద సంఘ అధ్యక్ష ఎన్నికలలో ప్రముఖ సీనియర్ న్యాయవాది బూరగడ్డ అశోక్ కుమార్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన తన సమీప ప్రత్యర్థి మాదివాడ వెంకట నరసింహారావు పై 82 ఓట్ల ఆదిక్యంతో గెలుపొందారు. మొత్తం 256 ఓట్లు పోలవగా అశోక్ కుమార్ కు 163, నరసింహారావుకు 81 ఓట్లు రాగా, నోటాకు 10 ఓట్లు వచ్చాయి. రెండు ఓట్లు చెల్లని ఓట్లుగా మిగిలిపోయాయి. ఎలక్షన్ కమిషనర్ గా వింజమూరు శివరాం ఎన్నికలను పర్యవేక్షించారు. న్యాయవాద సంఘ ఎన్నికలలో మిగిలిన పదవులు ఏకగ్రీవం కాగా, అధ్యక్ష పదవికి మాత్రం ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షుడు బూరుగడ్డ అశోక్ కుమార్ ను పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అభినందించారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో జాతీయ ప్రధాన రహదారిపై గురువారం రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. చినముత్తేవి చక్రధర్ కాలనీకి చెందిన చీలి వీరాస్వామి (83) వైద్యం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతున్నాడు. ఈ దశలో నిడుమోలులోని జాతీయ రహదారి రోడ్డు దాటుతుండగా విజయవాడ వైపు నుంచి వేగంగా వస్తున్న ఏపీ 05 డిపి 57 36 నెంబర్ గల హెూండా కారు ఢీ కొట్టింది. దానితో వీరస్వామి అక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు కూచిపూడి ఎస్సై టీ శ్రీనివాస్ తెలిపారు. ఇది ఇలా ఉండగా ప్రమాదానికి కారణమైన కారులోని వ్యక్తులను మంత్రిపాలెం సర్పంచ్ పంది కృష్ణ తన కారులో ఎక్కించుకొని హడావిడిగా తీసుకువెళ్ళటం చర్చనీయాంశంగా మారింది.

భువనేశ్వరి 'నిజం గెలవాలి యాత్ర'

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో చంద్రబాబు అక్రమ అరెస్ట్ వార్తా విని బాధతో మరణించిన యార్లగడ్డ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను నారా భువనేశ్వరి పరామర్శించారు. గురువారం గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులతో కలసి నారా భువనేశ్వరి మృతి చెందిన శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా అమె చంద్రబాబు భరోసా పత్రాని అందజేసి అనంతరం అమె మాట్లాడుతూ గుడివాడ ప్రజలను మా కుటుంబం ఎప్పుడు మర్చిపోదన్నారు. నందమూరి తారక రామారావును గుడివాడ ప్రజలు గెలిపించి సీఎంను చేశరన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 360 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసిన చంద్రబాబు, ప్రతి ఏటా ఏడున్నర కోట్ల మంది ఆకలి తీర్చారన్నారు. తనకోసం కుటుంబం కోసం కంటే కూడా ప్రజలకు మేలు చేయడం కోసమే చంద్రబాబు ఎక్కువ ఆలోచించేవారన్నారు. వైసీపీ అంటేనే వినాశనం. అమరావతి, పోలవరం అన్నా క్యాంటీన్లు ఇలా ప్రజల కోసం చంద్రబాబు తీసుకొచ్చిన ప్రతి ఒక్కటి ఆపేశారన్నారు. వైసిపి బాధలు పడలేక పరిశ్రమలన్నీ పక్క రాష్ట్రాలకు పోతున్నారు. ఐటీ మంత్రిగా లోకేష్ అనేక ఐటీ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు విజన్ 2020 అంటే కొందరు వెకిలిగా నవ్వారు. ఇప్పుడు ఆయన కట్టిన ఐటీ కంపెనీలు లక్షలాదిమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నాయిని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ తోటి వారితో కూడా టిడిపికి ఓట్లు వేయించి చంద్రబాబును గెలిపిస్తే, మన రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు తరాలు బాగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్యకర్తలు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : ఆగిపోయిన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని గన్నవరం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్ల కాలంలో రూ. 68వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులపై ఖర్చు చేసిందని గురువారం తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులను నిర్మించడం వల్ల అటు రైతాంగానికే కాకుండా ఇటు పరిశ్రమలకు కూడా ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు వ్యవస్థల్లో, విధానాల్లో మార్పులు కోరుకుంటున్నారని, మరో 50 రోజుల్లో ప్రజలందరి సహకారంతో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు ఇవ్వటంతో పాటు పింఛన్ దారులకు ప్రతి నెల ఒకటో తేదీ నే పింఛను అందిస్తామన్నారు. దివాలా తీసిన రాష్ట్రానికి జవసత్వాలు అందించాలనే లక్ష్యంతో బిజెపి జనసేన పార్టీలు ఎన్నికల పొత్తు పెట్టుకున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో విజ్ఞతతో అలోచించి టీడీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి జేసీబీ పాలనకు చరమగీతం పాడాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు.

అమెరికాకు కేయూ విద్యార్థులు

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్: కృష్ణా విశ్వవిద్యాలయం నుండి ఎంపిక చేసిన ఐదుగురు విద్యార్థులు ఉన్నత చదువులు నిమిత్తం అమెరికాకు వెళ్లనున్నట్లు ఉపకులపతి ఆచార్య జి. జ్ఞానమణి ప్రకటించారు. గురువారం కెయూ ఇంజినీరింగ్ కళాశాల సీనియర్ విద్యార్థులతో ముఖాముఖి సంభాషణలో ఆయన మాట్లాడుతూ, గత నెలలో అమెరికాకు చెందిన సిలికానాంధ్ర విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. దానిలో భాగంగా ఆసక్తి కలిగిన ఐదుగురు విద్యార్థులు కు అమెరికాలో ఎంఎస్ చదవడానికి అవసరమైన ట్యూషన్ ఫీజు లేకుండా అడ్మిషన్ ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తూ మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. ఆసక్తి గల విద్యార్థులు తమ బయోడేటా తో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నీ సంప్రదించాలని సూచించారు. ప్రయాణ ఖర్చులు, ఇతర అవసరాలు విద్యార్థులు భరించవలసి వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్
Indian Bank
ALLAHABAD
ఇండియన్ బ్యాంక్
మూలలంక భాస్కరరావుపేట
కలిదిండి మండలం, కృష్ణా జిల్లా-521344

"అనుబంధం-4-ఎ" (నిబంధన 8(6) చూడుము)
స్థిర ఆస్తుల విక్రయానికి అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ అఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు) 2002, నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
శ్రీమతి పులి నాగేశ్వరమ్మ (రుణగ్రహీత) నుంచి సెక్యూరిటీ క్రెడిటార్ ఇండియన్ బ్యాంక్ కు బకాయి పడిన మొత్తం 19.03.2024 నాటికి రూ.19,46,469/- (పంతొమ్మిది లక్షల నలభైఆరువేల నాలుగు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) లను భవిష్యత్తు వడ్డీ, వ్యయాలు, ఇతర ఛార్జీలతో మరియు దానిపై ఖర్చులతో తిరిగి రాబట్టేందుకు సెక్యూరిటీ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్ అధీకృత అధికారి ద్వారా స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/అధీనం చేసిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని 'ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగా', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అక్కడ ఉన్నది ఏమైనా ప్రాతిపదిక'పై తేదీ: 29.04.2024 న విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయడమైనది.
ఇ-వేలం విధానం ద్వారా విక్రయానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు ఈ కింద పేర్కొనడమైనది.
రిజర్వు ధర: 18,04,000.00 మరియు ధరావత్తు సొమ్ము డిపాజిట్: 1,81,000.00
ఆస్తి వివరాలు: 1. ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, పడమటిపాలెం, హనుమాన్ గుడి వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.49/8, 49/9లోని 151.00 చదరపు గజాల విస్తీర్ణం. మొదటి అంశం: తూర్పు: రోడ్డు, దక్షిణం: అన్నం సత్యనారాయణ రోడ్డు, పడమర: సుధాలత్తుల నరసింహారావు భూమి, ఉత్తరం: 12 అడుగుల వెడల్పు ఉమ్మడి దారి.
రిజర్వు ధర: రూ.18,04,000/-; ఇఎండీ: రూ.1,81,000/-
ఇ-వేలం తేదీ: 29.04.2024, సమయం: రూ.10.00 గం.ల నుంచి సా.05.00 గం.లు
బ్యాంకుకు తెలిసిన ముందస్తు రుణభారాలు-నిల్
ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనేందుకు మా యొక్క ఇ-వేలం సేవను అందించు సర్వీస్ ప్రొవైడర్ ఎంఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.mstcecommerce.com) ను సందర్శించవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. సాంకేతిక సహాయానికై దయచేసి ఎంఎస్‌టిసి సహాయ కేంద్రం నం.033-22901004 మరియు ఇతర సర్వీస్ ప్రొవైడర్ సహాయకేంద్రంలో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్‌లైన్ నంబర్లకు కాల్ చేయగలరు. ఎంఎస్‌టిసి లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కొరకు దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ఇఎండి స్థితి కొరకు దయచేసి ibapiop@mstcecommerce.com లను సంప్రదించగలరు. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నియమ నిబంధనల కొరకు దయచేసి https://ibapi.in లో చూడగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాల కోసం దయచేసి హెల్ప్‌లైన్ నంబర్ '18001025026' మరియు '011-41106131'లో సంప్రదించగలరు.
https://ibapi.in మరియు www.mstcecommerce.com వెబ్‌సైట్‌లో ఆస్తి కొరకు వెదుకుతున్నప్పుడు పైన తెలిపిన ఆస్తి ఐడి సంఖ్యను ఉపయోగించాల్సిందిగా బిడ్డర్లకు సూచించడమైనది.
ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాలకు దయచేసి 9121020048/8374092254 సంప్రదించగలరు.
తేదీ : 19-03-2024
ప్రదేశం: విజయవాడ
సం/-అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్ , విజయవాడ

చరిత్రకు పుట్టినిల్లు దివిసీమ

విశాలాంధ్ర-చల్లపల్లి : వేల సంవత్సరాల చరిత్రకు పుట్టినిల్లు దివిసీమ అనీ, పురిటిగడ్డలో లభించిన ఇక్ష్వాకుల నాటి బ్రాహ్మి లిపి శాసనం నిరూపితం చేసిందని మాజీ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ గ్రామంలోని పోతురాజు దేవాలయ పునఃనిర్మాణ క్రమంలో పోతురాజు శిల పురాతన చరిత్ర వెలుగులోకి వచ్చింది. ఆలయ పునఃనిర్మాణ కమిటీ పెద్దలు నాదెళ్ల శివరామకృష్ణ, పురిటిగడ్డ జడ్పీ హైస్కూల్ ప్లస్ అధ్యాపకురాలు ఓలేటి ఉమా సరస్వతి ఈ పోతురాజు శిల ప్రాచీనత గుర్తించి పురావస్తు శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. తద్వారా ఈ ప్రాచీన శిల చరిత్ర వెలుగుచూడగా, గురువారం బుద్ధప్రసాద్ పురిటిగడ్డకు వచ్చి పోతురాజు శిలను పరిశీలించి స్థానిక పెద్దలతో మాట్లాడారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, ప్రాచీన శిల మూడవ శతాబ్దం నాటిది అనీ, ఇక్ష్వాకుల కాలం నాటి ఈ శిలపై ప్రాకృత భాషలో ఆనందా అనే బౌద్ధగురువు శ్లాబు వేయించాడని రాసి ఉందని ఆర్కిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శాసన విభాగం సంచాలకులు తెలియచేశారన్నారు. శాతవాహనుల తర్వాత ఇక్ష్వాకులు క్రీ.శ. 200-218 మధ్య దాదాపు వందేళ్లపాటు నాగార్జుకొండ సమీపంలోని విజయపురిని రాజధానిగా చేసుకుని పరిపాలించారనీ, ఆ సమయంలో దివి ప్రాంతం వారి పాలనలో ఉండేదన్నారు. కృష్ణానది లోయలో బౌద్ధమతాన్ని వ్యాపింపచేయటమే కాకుండా బౌద్ధ శిల్ప కళను ప్రోత్సహించారని చెప్పారు. నాగార్జున కొండను గొప్ప బౌద్ధ విద్యాకేంద్రంగా రూపొందించారని బుద్ధప్రసాద్ చరిత్రను వివరించారు. దేశవిదేశాల నుంచీ విద్యను అభ్యసించటానికి ఇక్కడకు వచ్చేవారనీ, అప్పటికే ఘంటసాల గొప్ప బౌద్ధ క్షేత్రంగా వర్ధిల్లుతోందని తెలిపారు. ప్రాచీన శిలలు, శిల్పాలు, శాసనాలు ఎక్కడ లభ్యమైనా ప్రజలు తెలియచేయాలని బుద్ధప్రసాద్ ప్రజలను కోరారు. పురిటిగడ్డ పేరు ప్రాధన్యత కలదనీ, గడ్డ అంటే నది ఒడ్డున కల భూభాగము అని అర్థమనీ,పురిటిగడ్డ అంటే నది ఒడ్డున గల తొలిగడ్డగా భావించవచ్చని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో పురిటిగడ్డ ఖాదీ ఉత్పత్తి కేంద్రంగా వర్ధిల్లిందన్నారు. 1929లో మహాత్మాగాంధీ పురిటిగడ్డ ప్రాంతానికి వచ్చినప్పుడు అనుదినం 60రాట్నాలు వడకటం చూసి ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ, ప్రముకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, పరుచూరి సురేష్, దేవభక్తుని గోపాలకృష్ణ, పరుచూరి బసవ శంకరరావు, కైతేపల్లి శ్రీనివాసరావు, తాతా సుబ్బారావు, దొడ్డపనేని రంగారావు, చిమటా వెంకటేశ్వరరావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను తాకట్టు పెడితే సహించం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మాదిగలను మరోసారి చంద్ర బాబు(కూటమికి)కు తాకట్టు పెట్టేందుకు మంద కృష్ణమాదిగ కంకణం కట్టుకున్నాడని,ఈ కుటిల స్వార్థ రాజకీయాలను తిప్పికొట్టేందుకు చైతన్య వంతులైన మాదిగలంతా సిద్ధంగా ఉన్నారని మాదిగ సంఘాల నాయకులు హెచ్చరించారు. ఎన్డీయే కూటమికి మందకృష్ణ మద్దతు ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గురువారం గాంధీనగర్‌లోని హెూటల్ ఐలాపురం కన్వెన్షన్ నందు ఆంధ్రప్రదేశ్ మాదిగ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాదిగ కార్పోరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు,లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురు పాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశానికి పార్లమెంట్ చట్టబద్ధత కల్పించకుండా సుప్రీంకోర్టులోకి తోసేసి కుట్ర చేసినది బీజేపీ కాదా అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని 2014లో తిరుపతి వెంకన్న సాక్షిగా టీడీపీతో కలసి బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి.. దాన్ని చెత్త బుట్టలో వేసిన విషయాన్ని మరిచిపోయారా అని నిలదీశారు. వర్గీకరణ అంశాన్ని పదేళ్ల పాటు నాన్చి,సుప్రీంకోర్టులోకి తోసేసిన బీజేపీకి రుణపడాలా..ఓటు వేయాలా అని ప్రశ్నించారు. చంద్ర బాబు మోసగాడు.. నమ్మకద్రోహి.. మోసానికి బ్రాండ్ అంబాసిడర్, వెన్నుపోటు దారుడు అని మాట్లాడిన మంద కృష్ణ .. మళ్లీ కాపురం చేయాలని చూడడం సిగ్గుచేటన్నారు. మందకృష్ణ మాదిగ కుటిల రాజకీయాలను ఏపీ మాదిగలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరిం చారు. ఏపీలో మందకృష్ణ మాదిగ ఏ కార్యక్రమం చేపట్టిన మాదిగలంతా తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల నాయకులు పరిశపోగు శ్రీనివాసరావు, దాసరి సువర్ణరాజు,బూదాల శ్రీను, మేదర సురేష్ కుమార్,కొరిటిపాటి ప్రేమ్‌కుమార్, మేకల రవి తెనాలి లాయర్, గద్దం బాపిరాజు,చురుమల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు : ఆర్డీఓ

విశాలాంధ్ర-నందిగామ: రిటర్నింగ్ అధికారి మరియు నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ రవీంద్రరావు ఆయన కార్యాలయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం నందు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్స్ వారి పరిధిలో మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ను ఎటువంటి ఉల్లంఘనలు జరగకుండా వారి పరిధిలో ఎక్కడా రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రచారాలు గానీ, సమావేశాలు గానీ అనుమతులు లేకుండా జరపకూడదని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వలంటీర్లు ఎక్కడా కూడా రాజకీయ పార్టీలకు గానీ, వ్యక్తులకు గానీ కలిసి మద్దతు తెలపకుండా చూడాలని, ఒకవేళ అటువంటి నియమ నిబంధనలు ఉల్లంఘించిన యెడల వారిపైన ఎన్నికల నియామవళి ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్,నందిగామ, చందర్లపాడు, వీరుల్లపాడు, కంచికచర్ల మండలాలకు సంబంధించిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

మతోన్మాదులను ఓడించండి... లౌకికవాదులను గెలిపించండి

విశాలాంధ్ర-విజయవాడ: మతోన్మాదులను ఓడించి లౌకికవాదులను గెలిపించడం ద్వారా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇండియా కూటమి అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ 34, 35, 56 డివిజన్‌ల సీపీఐ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేదారేశ్వరపేటలో సీపీఐ 35వ డివిజన్ కార్యదర్శి పి.తాతారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టే విధంగా అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి దాసోహం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నో మతాలు, కులాలు కలసి మెలసి జీవిస్తున్న భారతదేశ సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా మతాన్ని రాజకీయం చేసి మోదీ ప్రభుత్వం మరొకసారి అధికారంలోకి రావటానికి కుట్ర పన్నుతుందని ధ్వజమెత్తారు. వికసిత భారత్ అని అనేక నినాదాలు ఇస్తున్న మోదీ మణిపూర్‌లో జరిగిన మారణకాండ, దౌర్జన్యాలు మహిళ మానభంగాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. చట్టసభల్లో ప్రశ్నించే గొంతులు కరువయ్యాయని చెప్పారు. కమ్యూనిస్టులు బలహీనపడటం ప్రజలకు ఎంతో నష్టమని పేర్కొన్నారు. విజయవాడలో కమ్యూనిస్టుల హయాంలో జరిగిన సమగ్రమైన అభివృద్ధి నేటి తరాలకు వివరించి కమ్యూనిస్టులకు ఓటు వేసే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు శంకర్ ఉద్బోధించారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు ఓర్సుభారతి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగ స్ఫూర్తికి ఓటు హక్కు నిదర్శనమని, ప్రజాస్వామ్య పరిరక్షణ ఓటుతోనే సాధ్యం అన్నారు. సీపీఐ 34వ డివిజన్ కార్యదర్శి కాళ్ల చిన్నప్ప సమావేశానికి స్వాగతం లికారు. 56 డివిజన్ సహాయ కార్యదర్శి బాబుబాషా వందన సమర్పణ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ 34వ డివిజన్ సహాయకార్యదర్శులు కాళ్ల విజయ్, కుమార్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియా సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మీడియా సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని మీడియా సంస్థల ప్రతినిధులకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్ కుమార్‌రెడ్డి సూచించారు. నగరంలోని స్టేట్ గెస్ట్‌హౌస్ ప్రాంగణంలోని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్ కుమార్‌రెడ్డి.. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ తప్పుదోవ పట్టించేలా సమాచార ప్రవాహం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు.. ఇలా వివిధ స్థాయిల్లో అధికారులు అందించిన ధ్రువీకరించిన సమాచారాన్ని ఈ మీడియా సెంటర్‌లో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. గత ఎన్నికల్లో విజేతల వివరాలు, మెజారిటీ తదితర వివరాలను డిస్‌ప్లే చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ఎన్నికలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించడంలో మీడియా పాత్ర కీలకమని.. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ద్వారా ఎన్నికల సమాచారాన్ని అధికారికంగా అందించడం జరుగుతుందని కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమాల సమాచారాన్ని కూడా అందించడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు ఈ మీడియా సెంటర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశాలు కూడా జరగనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రాష్ట్రంలోనే అత్యధికంగా రూ. 3.68 కోట్ల నగదు, మద్యం, విలువైన లోహాలు తదితరాల సీజర్లు జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఒక్క నగదే రూ. 1.48 కోట్ల మేర ఉన్నట్లు తెలిపారు. గరికపాడుతో పాటు 11 కీలక పాయింట్లలో పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ క్రియాశీలంగా పనిచేస్తున్నాయన్నారు. కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం, ఓటర్ హెల్ప్‌లైన్ 1950, సీ విజిల్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ) తదితరాల ద్వారా వస్తున్న ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు కూడా కొత్తగా ఓటు నమోదుచేసుకునేందుకు వీలుకల్పించే ఫారం-6లను స్వీకరించి, పరిష్కరించనున్నట్లు తెలిపారు. పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా మాట్లాడుతూ మంచి ఏర్పాట్లతో మీడియా సెంటర్ ద్వారా ఇక్కడ ఎన్నికలకు సంబంధించి అందుబాటులో ఉంచిన పుస్తకాలను మీడియా రిఫరెన్స్‌కు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను సరైన విధంగా, సమర్థవంతంగా కవరేజ్ చేసేందుకు వీలుగా ఈ సెంటర్‌లో మంచి సమాచార నిధి అందుబాటులో ఉందని.. ఈ సమాచారాన్ని ఫలప్రదంగా ఉపయోగించుకోవాలని అన్నారు. విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలు, నిబంధనలతో పాటు స్థానికంగా మునిసిపల్ చట్టాలు, నిబంధనలు కూడా అమల్లో ఉంటాయని.. కచ్చితత్వంతో సరైన విధంగా ఎన్నికల వార్తల ప్రచురణ, ప్రసారం వల్ల ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో కీలక భాగస్వామ్యం అందించవచ్చన్నారు. సమాచారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కార్యక్రమంలో డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, అడిషనల్ పీఆర్‌వో కె.రవి, పబ్లిసిటీ సహాయకులు వీవీ ప్రసాద్, ఏవీఎస్ సాయిబాబా, కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో టీడీపీ పార్టీ తమ ఎన్నికల కార్యాలయాన్ని గురువారం ప్రారంభించింది. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టాల్సిన ఎన్నికల ప్రచారంపై ప్రణాళికలు చర్చించారు. అనంతరం స్థానిక కాకతీయ కమ్మ కల్యాణమండపంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మట్టా వేణుగోపాలరావు, తిరువూరు నియోజకవర్గ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని), పలువురు మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ
7వ అదనపు డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో
E.A. No. 49/2023 in E.P. No. 9/2022 in O.S. No : 314/2013

బిట్వీన్:
బోయపాటి వెంకటసుబ్బమ్మ (లేటు) మరియు ఇతరులు ... డిక్రీహోల్డర్స్
మరియు
కొండేటి సరోజిని (లేటు) మరియు ఇతరులు ... జడ్జిమెంట్‌డెట్టార్స్

To :
R2 / JDR No.2 : Kondeti Udaya Kumar, S/o Late. Krishna Murthy, Chalasani Venkata Krishnaiah Street, D.No. 33-20-5/A, Suryaraopet, Vijayawada-2
R3 / JDR No.3 : Kondeti Ravi Kumar, S/o Late. Krishna Murthy, Chalasani Venkata Krishnaiah Street, D.No. 33-20-5/A, Suryaraopet, Vijayawada-2
R3 / JDR No.5 : Kondeti Prasonamba, S/o Late. Krishna Murthy, Chalasani Venkata Krishnaiah Street, D.No. 33-20-5/A, Suryaraopet, Vijayawada-2

పై నెంబరు ఎగ్జిక్యూషన్ పిటిషన్‌లో 2, 3 మరియు 5వ జడ్జిమెంట్‌డెట్టార్స్ అనువారికి నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 19-04-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం గం. 10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు గల పిటిషన్ తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 19-04-2024

Somu Krishna Murthy, Advocate
29-37-64, Eluru Road, Near Vijaya Talkies, Vijayawada - 520 002.
విజయవాడ : తేది : 25-03-2024

సత్యనారాయణపురంలో కేంద్ర బలగాల కవాతు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): సార్వత్రిక ఎన్నికలో నేపథ్యంలో గురువారం విజయవాడ సత్యనారాణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. సెంట్రల్ ఏసీపీ డీవీఎస్ ప్రసాద్ స్థానిక పోలీస్ స్టేషన్ సీఐ యం.వెంకట నారాయణతో కలిసి శారదా కళాశాల, బీఆర్‌టీయస్ రోడ్డు, శ్రీనగర్ కాలనీ, మధురనగర్ ప్రాంతాల్లో కవాతు చేపట్టారు. ఈ సందర్భంగా సెంట్రల్ ఏసీపీ డీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవచ్చున న్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుతాయని ఎవరూ భయపడాల్సిన పనిలేదని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలనే ఉద్దేశంతో కేంద్ర భద్రతా బలగాలతో కవాతు నిర్వహించామన్నారు. ప్రజలలో అభద్రతా భావాన్ని తొలగించి, మేమున్నామన్న భరోసా కల్పించేందుకు కవాతు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కవాతులో సింగ్‌నగర్ సీఐ గురు ప్రకాష్, స్టేషన్ సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

వైభవంగా తిరుపతమ్మ పసుపు కుంకుమ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ చిన్న తిరుణాళ్ళ మహోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం 4-12 నిముషాలనుండి అమ్మవారి పుట్టింటి పసుపు కుంకుమ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. తిరుపతమ్మ చిన్న తిరుణాళ్ళ లో ప్రధాన ఘట్టంగా భావించే ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుండి లక్ష లాది మంది భక్తులు తరలివచ్చారు. అమ్మ వారి పుట్టింటి గ్రామ మై న అనిగండ్ల పాడు నుండి అమ్మవారి వంశీకులు కొల్లా. శ్రీనివాసరరావు పసుపు కుంకుమ ల తో పాటు సారెను విద్యుత్ దీపాలతో అలంకరించిన ఎడ్ల బండ్లపై ఉంచి ఊ రేగింపుగా సుమారు రెండు వందల ఎడ్ల బండ్లపై గా ఊరేగింపు గా శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయానికి పసుపు కుంకుమ లు తీసుకువచ్చారు. ముందుగా అనిగండ్ల పాడు గ్రామం లోని గ్రామ స్తులు ఆలయ కార్యనిర్వాహణాధికారి. కె. రమేష్ నాయుడు.ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన. గోపి. సూరిబాబు. ఆధ్వర్యంలో పూజా కార్యక్రమానికి నిర్వహించారు. పసుపు కుంకుమ ల ఊరేగింపు పెనుగంచిప్రోలు కాజ్ వే మీదుగా అమ్మవారి ఆలయానికి చేరుకుంది. ఆలయం చుట్టూ ప్రదక్షిణ లు నిర్వహించి. అనంతరం అమ్మవారికి పసుపు కుంకుమ లు సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని కన్నులారా విక్షించేందుకు అనేక రాజకీయపార్టీ ల నాయకులు సర్పంచ్ వేల్పుల. పద్మకుమారి. రాష్ట్ర నెట్ క్యాఫ్ చైర్మన్ వేల్పుల. రవికుమార్. జడ్ పి టీ సి. ఊట్ల. నాగమణి. ఎంపిపి. మార్కాపూడి. గాంధీ. అనిగండ్ల పాడు. సర్పంచ్. బోశెట్టి. జ్యోతి బ్రాహ్మం.సొసైటీ అధ్యక్షులు. పిడికిడి. కొటే శ్వర రావు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు. చింతల. సీతారామయ్య.ఆలయ మాజీ చైర్మన్లు. నూతల పాటి. చెన్న కేశవ రావు. కర్ల. వెంకటనారాయణ. అత్తులూరి. అచ్యుతరావు. లగడపాటి. వెంకటేశ్వర రావు. వాసిరెడ్డి. బేనార్జీ.సిపిఐ నాయకులు. వల్లం కొండ. బ్రాహ్మం. పాటిబండ్ల. లక్షయ్య. గద్దం. శ్రీనివాసరరావు.వల్లం కొండ. భాస్కర రావు. సిపి ఎం. నాయకులు గురవయ్య. దార నాగేశ్వర రావు. తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయడానికి నందిగామ డివిజన్ ఏసీపీ రవి కిరణ్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సీఐ జానికిరామ్ పర్యవేక్షణ లో స్థానిక ఎస్ ఐ. రాంబాబు. వత్సవాయి ఎస్ ఐ అభిమాన్యూ. చిల్లకల్లు. జగ్గయ్యపేట. ఎస్ ఐ లు బందోబస్త్ నిర్వహించారు.

పాస్‌పోర్టు పోయినది

ఎన్.టి.ఆర్.జిల్లా, పెనమలూరు మండలం, పోరంకి కాపురస్తులు **మందరపు విజయలక్ష్మి, భర్త మందరపు వెంకటరావుకు** సంబంధించిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.**R2811044**, తేది: **5-7-2017** హైదరాబాద్ పరిధిలో జారీ చేయబడిన పాస్‌పోర్టు ది.**22-01-2024**న ఫోటోస్టాట్ నిమిత్తం మా ఇంటినుండి పెనమలూరులో జిరాక్స్ తీయించుటకు బైక్‌పై వెళుతుండగా మార్గ మధ్యలో పోయినది. ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

మందరపు విజయలక్ష్మి,
భర్త ఎం.వెంకటరావు, డోర్ నెం.17-69/36, ఫ్లాట్ నెం.501, శివసదన్ అపార్టుమెంట్స్, పోరంకి, పెనమలూరు మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా. సెల్: **9912813386**

NOTICE
IN THE COURT OF THE HON'BLE VIII Addl. DISTRICT JUDGE, VIJAYAWADA
A.S. No. 115 / 2022
Between:
Andhra Pradesh Capital Region Development Authority (CRDA), Vijayawada (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner. ....Appellant
And
Majeti Savithri & Others. .....Respondents
To,
R-1: Majeti Savithri,W/o.Narasimha Vara Prasad, R/o. #18-4-53,2nd line Kedareswara pet, Vijayawada.
R-3: Motha Prathima Priyadarshini ,D/o. B.V.Prasanna Kumar,
R-4: Perikala Prasanthi ,D/o.Late B.V.Prasanna Kumar,
R-5: Bollapalli Sandeep,S/o.Late B.V.Prasanna Kumar,R-3 to R-5 are R/o.Door No:40-9/4-2/1,Plot No:103A,Municipal Employees Colony, Opp. Pinnamaneni Poly Clinic, Patamata,Vijayawada.
పైనెంబరు అప్పీలు దావాలో 1 మరియు 3 నుండి 5వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరువేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:18-04-2024న ఉ॥గం॥10-30ని॥లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరుఅయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:18-04-2024
పసుపులేటి నరసింహారావు, అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట, గుంటూరు.సెల్: 9848334346

NOTICE
IN THE COURT OF THE HON'BLE VIII Addl. DISTRICT JUDGE, VIJAYAWADA
A.S. No. 119 / 2022
Between:
Andhra Pradesh Capital Region Development Authority (CRDA), Vijayawada (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner. ....Appellant
And
Nelakuditi Srinivasa Rao & Others. ...Respondents
To,
R-1: Nelakuditi Srinivasa Rao, S/o.Koteswara Rao, Lakshmi Nagar,Payakapuram.Vijayawada-15
R-3: Motha Prathima Priyadarshini, D/o.B.V. Prasanna Kumar.
R-4: Perikala Prasanthi, D/o.Late B.V.Prasanna Kumar.
R-5: Bollapalli Sandeep,S/o.Late B.V.Prasanna Kumar.R-3 to R-5 are R/o.Door No:40-9/4-2/1,Plot No:103A,Municipal Employees Colony, Opp. Pinnamaneni Poly Clinic, Patamata,Vijayawada.
పైనెంబరు అప్పీలు దావాలో 1 మరియు 3 నుండి 5వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరువేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:18-04-2024న ఉ॥గం॥10-30ని॥లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరుఅయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:18-04-2024
పసుపులేటి నరసింహారావు, అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట, గుంటూరు.సెల్: 9848334346

అరకు ఎంపీ సీటు గిరిజనలకే కేటాయించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : అరకు పార్లమెంట్ సీటు నిజమైన గిరిజనలకే కేటాయించాలి అని మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు నిమ్మక జయరాజు డిమాండ్ చేశారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మరో మాజీ ఎమ్మెల్యే కెకెవివిసత్యనారాయణ రెడ్డితో కలసి ఆయన మాట్లాడుతూ అరకు ఎస్టి పార్లమెంట్ సీటును నిజమైన గిరిజనులకే ఇవ్వాలని, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడవద్దని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మాజీ ఏంపి కొత్తపల్లి గీతను మరలా అరకు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం ఆదివాసి సమాజమును అపహస్యము చేయడమేనని,అంతే కాకుండా గిరజనుల హక్కులను కాల రాయడమే అవుతుందన్నారు.మా రిజర్వేషన్ సీట్లులో అర్హత లేని గిరిజన కానీ కొత్తపల్లి గీత ఆమె (ఎస్సీ మాల) అని, మాల కాదు అని హైకోర్టు కూడా కొట్టివేసిందని అయితే కోర్టులో స్టే ఉండటం వలన ప్రపకటించలేదన్నారు.అమెకు సీటు కేటాయించడం వెనుక రాష్ట్ర అధ్యక్షరాలు తప్పుడు సమాచారం కేంద్ర పార్టీకి పంపడం వలనే వైఫల్యం జరిగిందన్నారు.భారత కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసిన బిజెపి పార్టీ అని, బిజెపి పార్టీ మూడవసారి అధికారంలోకి రాబోతున్న పార్టీకి రాష్ట్రంలో ఆదివాసి సోదరులకు అన్యాయం చేయటం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు.ఇప్పటికైనా సీటును మార్పు చేయమని పార్టీలో వాస్తవాలు తెలుసుకొని నిజమైన వారికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

Y.V.RAO SIDDHARTHA COLLEGE OF EDUCATION
KANURU, VIJAYAWADA - 07, Ph : 0866-2583313, 8074468544
(Affiliated to Krishna University and recognised by NCTE, SRC, Bengaluru & Accredited with NAAC 'B' Grade)
(Sponsored by : Siddhartha Academy of General & Technical Education, Vijayawada-520010)

ADMISSION NOTIFICATION
Spot and 'B' CATEGORY SEATS in B.Ed. COURSE (NON-MINORITY)

Applications are invited from eligible candidates for admission into B.Ed. Course (Regular) under 'Spot' Left over seats under Category-A (convenor quota) and under Category-B (Management Quota) for the academic year 2023-2024 in Mathematics, Biological Sciences, Social Sciences, Physical Sciences and English Methodologies.

Application forms can be obtained from the office of the principal between 10:00 AM to 4:00 PM on all working days from 30-03-2024 to 03-04-2024. All filled-in-application forms shall reach the office of the principal by Post / person on or before 4:30 PM on 03-04-2024.

Vijayawada, Sd/-
Dt. 28-03-2024. SECRETARY & CORRESPONDENT

చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో చిత్రలేఖనానికి ఉన్న ప్రాధాన్యత ఉందని జాతీయ చిత్రకారుడు లయన్ పీ.రమేష్, కార్యదర్శి పీజే.సుధాకర్‌లు అన్నారు. గురువారం విజయవాడ వన్‌టౌన్‌లోని సెయింట్ థామస్ విద్యాలయంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా చిత్రలేఖనంలో సైతం మార్పులు చోటుచేసుకుని సాఫ్ట్‌వేర్ రంగం వరకు విస్తరించిందన్నారు. చిత్రలేఖనం చిన్నతనం నుంచి చూసి వేయడమే కాకుండా ఏదైనా విషయం చెబితే అందుకు అనుగుణంగా సృజనాత్మక శక్తితో అద్భుత చిత్రాలు గీయగలరని తెలిపారు. ఏకాగ్రత, గురుభక్తి ఉండాలే గాని ఎంతటి విద్యనైనా ఎలాంటి శిక్షణ లేకపోయినా అలా చూసి ఇలా నేర్చుకోవచ్చని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ రాజు డేవిడ్ దొంతులూరి మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగివున్న చిత్రకళను వెలికితీస్తుందన్నారు. చిత్రలేఖనలో పోటీల్లో విద్యార్థులు మరింతగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో 150 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాంస్కృతిక జాయింట్ సెక్రటరీగా కొండాయగుంట రాము

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ వైసీసీ సాంస్కృతిక విభాగం జాయింట్ సెక్రటరీ కొండాయగుంట రామును ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావు నియమించారు. గురువారం పార్టీ కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండాయగుంట రాము మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి సాంస్కృతిక జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించిన వెలంపల్లి శ్రీనివాస్‌కు, 27వ డివిజన్ కార్పొరేటర్ మల్లీశ్వరీ బలరామ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. సాంస్కృతిక విభాగం తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు వెంకన్న శ్రీదేవి పైడి పాటి, శీలం భవానీరెడ్డి, ఆనంద్, పసుపులేటి రమేష్, సీతా రామయ్య, లోకేష్, గోపీ, విల్సన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE VIII Addl. DISTRICT JUDGE, VIJAYAWADA
A.S. No. 117 / 2022
Between:
Andhra Pradesh Capital Region Development Authority (CRDA), Vijayawada (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner. ....Appellant
And
Sk.Mahaboob Bee & Others. .....Respondents
To,
R-4: Motha Prathima Priyadarshini, D/o.B.V. Prasanna Kumar.
R-5: Perikala Prasanthi ,D/o.Late B.V.Prasanna Kumar.
R-6: Bollapalli Sandeep,S/o.Late B.V.Prasanna Kumar,All are R/o.Door No:40-9/4-2/1,Plot No: 103A, Municipal Employees Colony, Opp.Pinnamaneni Poly Clinic, Patamata,Vijayawada.
పైనెంబరు అప్పీలు పిటీషన్‌లో 4 నుండి 6 రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరువేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:18-04-2024న ఉ॥గం॥10-30ని॥లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరుఅయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది. (శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:18-04-2024
పసుపులేటి నరసింహారావు, అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట, గుంటూరు.సెల్: 9848334346

NOTICE
IN THE COURT OF THE HON'BLE VIII Addl. DISTRICT JUDGE, VIJAYAWADA
A.S. No. 116 / 2022
Between:
Andhra Pradesh Capital Region Development Authority (CRDA), Vijayawada (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner. ....Appellant
And
Gopisetty Venkata Satya Narayana & Others ...Respondents
To,
R-3: Motha Prathima Priyadarshini ,D/o. B.V.Prasanna Kumar.
R-4: Perikala Prasanthi, D/o.Late B.V.Prasanna Kumar.
R-5: Bollapalli Sandeep, S/o.Late B.V.Prasanna Kumar. All are R/o.Door No:40-9/4-2/1,Plot No:103A,Municipal Employees Colony, Opp. Pinnamaneni Poly Clinic, Patamata,Vijayawada.
పైనెంబరు అప్పీలు పిటీషన్‌లో 3 నుండి 5 రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరువేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:18-04-2024న ఉ॥గం॥10-30ని॥లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరుఅయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది. (శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:18-04-2024
పసుపులేటి నరసింహారావు, అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట, గుంటూరు.సెల్: 9848334346

NOTICE
IN THE COURT OF THE HON'BLE VIII Addl. DISTRICT JUDGE, VIJAYAWADA
A.S. No. 114 / 2022
Between:
Andhra Pradesh Capital Region Development Authority (CRDA), Vijayawada (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner. ....Appellant
And
Smt. T.Sowbhagya Lakshmi & Others ..Respondents
To,
R-1: Smt.T.Sowbhagya Lakshmi, W/o.Rambabu, Dr. No.77-149/3-7,Sundaraiah Nagar,Vijayawada-7
R-3: Motha Prathima Priyadarshini, D/o.B.V. Prasanna Kumar.
R-4: Perikala Prasanthi ,D/o.Late B.V.Prasanna Kumar.
R-5: Bollapalli Sandeep,S/o.Late B.V.Prasanna Kumar.R-3 to R-5 are R/o.Door No:40-9/4-2/1,Plot No:103A,Municipal Employees Colony, Opp.Pinnamaneni Poly Clinic, Patamata,Vijayawada.
పైనెంబరు అప్పీలు దావాలో 1 మరియు 3 నుండి 5వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరువేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:18-04-2024న ఉ॥గం॥10-30ని॥లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరుఅయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:18-04-2024
పసుపులేటి నరసింహారావు, అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట, గుంటూరు.సెల్: 9848334346

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన Tata Capital Limited, Vijayawada Branch వారి సూచనలమేరకు యావన్మం దికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు వద్దకు యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, దుర్గా అగ్రహారం, అన్నదాన సమాజం రోడ్డు, డోర్.నెం. 30-23-42 కాపురసుడు అంజూరు వెంకటేశ్వరరావుగారి కుమారుడు శేషుబాబు గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.28-10-2015వ దఖలు దస్తావేజు నెం.5864/2015 యస్.ఆర్.ఓ.గుణదలగా దఖలు పొందిన ఆస్తిని సర్వహక్కులతో అనుభవించుచూ సదరు ఆస్తిపై ఋణంకొరకు నాక్లయింటును సంప్రదించియున్నారు. సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ దఖలు దస్తావేజు 5864/2015 యొక్క 5 మరియు 6వ పేజీలు మరియు సదరు ఆస్తి తాలూకు ఒరిజినల్ లింకు దస్తావేజులు విక్రయ ద.నెం.6020/1990, సెటిల్‌మెంట్ దస్తావేజు నెం. 2755/1972 కనబడలేదని, పోయినవని దొరకలేదని, దొరికినవారు తెచ్చి ఇవ్వగలరని తెలియజేసి సదరు ఆస్తిపై ఋణంకొరకు నా క్లయింటును సంప్రదించియున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపై గాని, పోయిన దస్తావేజులపై గాని, మంజూరుచేయు ఋణముపై గాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియ జేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు,వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.
షెడ్యూలు: కృష్ణా డి॥, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, వి.యం.సి ఏరియాలోని విజయవాడ,దుర్గా అగ్రహారం మున్సిపల్ పాత వార్డు నెం.27, కొత్తవార్డు నెం.22, రెవిన్యూ వార్డు నెం.9, బ్లాకు నెం.13, ఎన్.టి.యస్.నెం.667, స్యూ అసెస్మెంటు నెం.525436, పాత డోరు నెం.30-5-8 మరియు 9, ప్రస్తుత డోరు నెం.30-5-8, మున్సిపల్ పన్ను రశీదు దాఖలా డోరు.నెం.30-5-6ఏర్డు దాఖలా చ.గ.133.0లు నివేశన స్థలము అందలి ఆర్.సి.సి.బిల్డింగ్ వగైరాలకు హద్దులు:తూర్పు: మున్సిపల్‌రోడ్డు,దక్షిణం:అంజూరు రమేష్ గారి ఆస్తి, పడమర: అంజూరు శేషుబాబు, ఉత్తరం: రామిశెట్టి వెంకమ్మ వగైరాల ఆస్తి.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ, తేది: 28-03-2024

డిజిటల్ గోల్డ్ సేవింగ్స్‌కు చెందిన యాప్ 'జార్' 20 మిలియన్ల మార్క్‌కు చేరుకుంది

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: సేవింగ్స్ విషయంలో 'జార్' ఆచరిస్తున్న వినూత్న విధానాలు, కస్టమర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్‌తో, సులువైన కస్టమర్ చర్యలు, సరికొత్త డిజైన్‌తో ఏకంగా ఇరవై (20) మిలియన్ల మార్క్‌ను అందుకుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఒక సగటు జార్ యూజర్ నెలకు ఇరవై రెండు సార్లు యాప్‌ను వినియోగిస్తున్నాడనన్నారు. ఇదిలా ఉంటే రోజుకు 1 మిలియన్‌కు పైగా ట్రాన్‌సాక్షన్స్‌తో ప్రస్తుత డిజిటల్ గోల్డ్ స్పేస్‌లో జార్ అగ్రస్థానంలో కొనసాగుతున్నదన్నారు. జార్ ఒక అద్భుతమైన ఇన్వెస్ట్‌మెంట్ పాలసీని కస్టమర్ల కోసం తీసుకొచ్చిందనన్నారు. ఇందులో ముఖ్యంగా కేవలం నలభై ఐదు సెకన్ల వ్యవధిలో కస్టమర్ కనీసంగా పది రూపాయలతో సేవింగ్స్ మొదలుపెట్టే అవకాశం కల్పించిందనీ వివారించారు. ఇప్పటికే డిజిటల్ గోల్డ్‌పై తమదైన ముద్ర వేసిన జార్ యాప్..తమ మార్కెట్‌ను మరింత విస్తృతం చేసుకోవాలని చూస్తున్నదనీ తెలిపారు. ముఖ్యంగా లెడింగ్, ఇన్వెస్ట్‌మెంట్‌లపై దృష్టి పెడుతూ కస్టమర్ల సంఖ్యను పెంచుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నదనీ, లింక్‌డిన్ 2023 ప్రకటించిన టాప్ స్టార్టప్‌లలో జార్ యాప్ ఒకటిగా నిలిచిందనీ వివారించారు.

రామాలయ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్లలో రాతి కట్టడంతో నిర్మాణం పూర్తిగా గావించుకున్న శ్రీరామాలయంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి, శ్రీ రాజ్యలక్ష్మీ దేవి, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, జీవధ్వజ, విమానశిఖర, రాజగోపుర ప్రతిష్ఠామహోత్సవ కార్యక్రమాలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి 30 వేల మంది దాకా హాజరు కాగా గుడి నిర్మాణ కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగాకుండా 30 వేల మందికి త్రాగునీరు, మజ్జిగ, భోజన వసతులను ఏర్పాటు చేశారు. పట్టణంలో రోడ్లన్నీ ట్రాఫిక్ తో నిండిపోయాయి.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హోమాలు అత్యంత వైభవంగా జరిగాయి.వేసవిలో త్రాగునీటికి ఇబ్బంది పడకుండా మంచినీటి సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. దేవాలయ కమిటీ వారు కార్యక్రమములో పాల్గొని తమవంతు సహాయ సహకారములు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు. అరుణ్ కుమార్ కి వేద ఆశీర్వచనాలు అందజేసి స్వామి వారి శేష వస్త్రంతో ఆలయ పండితులు సత్క రించారు. ఆయన కు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో స్థానికులు, చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

భగవద్విషయ సమాపన మహోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ నందు భగవద్విషయ సమాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. విశ్వవిఖ్యాత యతిసార్వభౌములు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామివారి మంగళాశాసనాలతో, ప్రేమైకమూర్తి, శిష్యసులభులు శ్రీశ్రీశ్రీ అష్టాక్షరీ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ అష్టాక్షరీ జీయర్ స్వామివారు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన విజయవాడ పట్టణంలో ఎన్నడూ జరగని ఆధ్యాత్మికమైన కార్యక్రమం జరిగిందని వెల్లడించారు. భగవంతుని గురించి చెప్పడానికి నియమం లేదని, ఎవరైనా చెప్పవచ్చు, ఎవరైనా వినవచ్చు అని అన్నారు. ఆచరించే వారు శాస్త్రబద్ధమైన ఆచరణ విధానాన్ని అనుసరించాలని అన్నారు. "భగవద్విషయం" అనేది విశిష్టాద్వైత సిద్ధాంత సంప్రదాయంలో ఉద్గ్రంధమని, 1102 పాశురాలతో వుండే గ్రంథమని వివరించారు. అనంతరం శ్రీమాన్ ఈయుణ్ణి శింగరాచార్య స్వామి, శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్య స్వామి, శ్రీమాన్ గుదిమెళ్ళ మురళీకృష్ణమాచార్యులు,శ్రీమాన్ వాధూల సముద్రాల శఠకోపాచార్య స్వామి,. శ్రీమాన్ శ్రీభాష్యం జగన్నాథాచార్యులు,. శ్రీమాన్ మరుధూరి నరసింహాచార్యులు, శ్రీమాన్ చించాపట్టణ గోమతం మోహనాచార్యులు భాగవతులను ఉద్దేసించి అనుగ్రహభాషణం చేసారు. అనంతరం నిర్వాహకురాలు, రామానుజదాసి పసుమర్తి పద్మజకుమారి మాట్లాడుతూ విజయవాడలో కనీవినీ జరుగని రీతిలో "యతిరాజనాథవల్లి గోష్ఠి" వారి "భగవద్విషయ సమాపన మహోత్సవం" జరిగిందని వెల్లడించారు. సంస్కృతంలో వున్న వేదాలను స్వామి నమ్మాళ్వార్లు తమిళంలో అనుగ్రహించారని చెప్పారు. అందులో సామవేదానికి సమానమైనది తిరువాయ్‌మొ దివ్య ప్రబంధం అని, ఆ ప్రబంధాన్ని మూడు సంవత్సరాలుగా యతిరాజనాథవల్లి గోష్ఠి తరపున ఆన్ లైన్ విధానంలో నేర్చుకోవడం జరిగిందని తెలిపారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్స్ అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామివారు, పసుమర్తి నందకిషోర్, చుండూరు సూర్యప్రకాశరావు తదితరులు మాత్రమే కాక యావత్ భారతదేశం నుండి, విదేశాల నుండి కూడా వెయ్యిమంది భాగవతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపించాలని కొడాలి నాని ప్రచారం

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ ఎమ్మెల్యేగా మరో సారి గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం స్థానిక 4,5వ వార్డులోని పాత కరంటు ఆఫీస్‌రోడ్డు, మార్కెట్ సెంటర్‌లలో ఎమ్మెల్యే కొడాలి నాని ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ మళ్ళీ జగన్‌మోహనరెడ్డిని ముఖ్యమంత్రి చేసి సంక్షేమ పథకాల గురించి వివరాస్తూ ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తును మళ్ళీ అధికారంలోకి తీసుకురావలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు ఎంవి నారాయణరెడ్డి, మండలి హనుమంతరావు, పాలేటి చంటి, రావులకొల్లు సుబ్రహ్మణ్యం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రన్ ఫర్ జీసెస్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గుడివాడ : పట్టణ దైవ సేవకుల అధ్యంలో శనివారం నిర్వహించే రన్‌ఫర్ జీసెస్‌ను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.శ్యాంబాబు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక లింగవరంరోడ్ లోని రివైవల్ పెంతుకోస్తు ప్రార్థన మందిరం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.శ్యాంబాబు అధ్యక్షతన ఈ నెల 30వ తేది శనివారం నిర్వహించే రన్‌ఫర్ జీసెస్‌ను విజయవంతం చేయాలన్నారు. శనివారం ఉదయం 5.30 ని॥లకు లింగవరం రోడ్డులోని జి.ఏ శేఖర్ అధ్వర్యంలో నిర్వహించే రివైల్‌పెంతుకోస్తు చర్చి నుండి పామర్రురోడ్డులోని ఆర్‌సియం చర్చి-2 వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క క్రైస్తవ సహోదరులు పాల్గొని క్రీస్తు మరణాన్ని జయించే పునర్దున కార్యక్రమంలో దేవునికి మహిమ పరిచే విధంగా రన్‌ఫర్ జీసెస్‌లో పాల్గొలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పాస్టర్లు బిషప్ అప్పికట్ల జాషువా, డా॥ జి.ఏ శేఖర్, ఫాదర్ గుజ్జుల మైఖేల్, ఎలైజా, ఏలిషా, ప్రసన్నకుమార్, పరంజ్యోతి, సత్యం, హలేల్లూయ, ఆంతోని, వెంపటి సైమన్, సునీల్, యేసుపాదం, కరుణ్‌కుమార్, విశ్వాసులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించా లని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుప తయ్య అన్నారు. గురువారం మంగళగిరి సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాటా ్లడారు. చిన్ని తిరుపతయ్య తన ప్రసంగానికి కొన సాగిస్తూ దేశంలో మతోన్మాద బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా భారతదేశ వ్యాప్తంగా ఇండియా కూటమి ఏర్పడిందని అన్నారు. ఈ ఇండియా కూటమి నుంచి పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. 10 సంవత్సరాల బీజేపీ పాలనలో భారత రాజ్యాంగం ధ్వంసం చేసే విధంగా పరిపాలన ఉందని అన్నారు. సీపీఎం సీనియర్ నాయకులు జేవీ రాఘవులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు మూడు బీజేపీ జపం చేస్తున్నా యని విమర్శించారు. బీజేపీ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిం దని విమర్శించారు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి ఇవ్వలేదని అన్నారు. విభజన హామీలను అమల పరచలేదని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే అసెంబ్లీకి, పార్ల మెంట్‌కు కార్మిక వర్గ, రైతాంగ ప్రతినిధులు ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజా పోరాటాలను బయట నిర్వహి స్తుంటే చట్ట సభల్లో మాట్లాడే ప్రజాప్రతినిధులను కూడా ప్రజలు ఎన్నుకోవాల్సిన అవసరం ఆసన్నమైంద న్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి అసెంబ్లీ నియో జకవర్గం నుంచి మంగళగిరి ఇండియా కూటమి అభ్యర్థి ఉంటాడని, అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు, సీపీఎం సీనియర్ నాయ కులు జొన్న శివశంకరరావు, పి.బాలకృష్ణ, గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చంగేయ్య, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలాజీ, పట్టణ నాయకులు ఎస్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేస్తే విలువేదీ... రామకృష్ణ

విశాలాంధ్ర-వత్సవాయి: అహర్నిశలు తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి నియోజకవర్గంలో అభివృద్ధికి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధిగా బొల్లా రామకృష్ణ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పూర్తిస్థాయిలో అవిశ్రాంతంగా విశిష్ట కృషి చేస్తున్న తనని ఒక ఇంటర్వ్యూలో మాజీ తెదేపా శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య బొల్లా రామకృష్ణ అనే వ్యక్తి గతంలో వైయస్సార్ పార్టీలో ఉండి తరువాత తెదేపాకు వచ్చారని అతను పార్టీలో ఉన్నా లేకపోయినా ఒరిగేదేమీ లేదని విమర్శించడం అత్యంత బాధాకరమని బొల్లా రామకృష్ణ పత్రికా సమూహంగా తెలిపారు.... గతంలో పార్టీలకు అతీతంగా ఉన్నప్పటికీ ఇచ్చిన మాట కోసం మాత్రమే రాజకీయం చేస్తున్నానని 29 రాష్ట్రాలలో సుమారు 25 వేల మంది తన సంస్థల్లో పని చేస్తున్నారని ... సంపాదించుకోవడం కోసం రాజకీయంలోకి రాలేదని ప్రస్తుత జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను పై 11 కేసులను రీ ఓపెన్ చేయించి పెన్షన్ నిలుపుదల అయినటువంటి వారి వైపు నిలబడి వారికి కోర్టు ద్వారా పెన్షన్ తెప్పించి... జగ్గయ్యపేట మున్సిపల్ ఎన్నికలలో కీలక పాత్ర పోషించి కోట్ల రూపాయలను వెచ్చించి తెదేపా కోసం కష్టపడితే నేడు శ్రీరామ్ రాజగోపాల్ ఉంటే ఉండు వెళ్ళిపోతే వెళ్ళిపో అనడం దుర్మార్గమైన చర్య అని అన్నారు..... పదవి వచ్చిన రాకపోయినా తెదేపాకు విధేయుడుగా ఉంటానని మంచి చేసిన వ్యక్తికి చెడు చేస్తారా... ఎదుగుదలను చూసి ఓర్వలేక పోతున్నారా... లేక.. ఎదురొస్తానని భయపడుతున్నారా... అని పలు సూటి ప్రశ్నలతో పత్రిక ముఖంగా మాజీ శాసనసభ్యునికి ప్రశ్నలను అడిగారు.. ఈ పత్రిక సమావేశంలో పరువులు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు

నేడు తాడేపల్లికి తరలిరండి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఘంటశాల మండలం తాడేపల్లిలో జరిగే నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి విచ్చేస్తున్నారని నియోజకవర్గం నుండి ఆ పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయ ప్రతినిధి గురువారం తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక ఘంటశాల మండలం తాడేపల్లి గ్రామంలోని కోడాలి సుధాకర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త గుండె పోటుతో మరణించగా, పరామర్శించేందుకు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా భువనేశ్వరి పరామ ర్శించేందుకు విచ్చేస్తున్నారని వీరితో పాటు కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు రానున్న సందర్భంగా పార్టీ నాయకులు, వచ్చి జయప్రదం చేయాలన్నారు.

రాక్షస పాలన అంతమొందించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణం 8వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అలుగూరి రాజశేఖర్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశా నికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ ప్రభుత్వం అలంబిస్తున్న విధానా లతో ప్రజల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు దీనికి ఉదాహరణ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో చేనేత కార్మికుడు పాల సుబ్బారావుతో సహా భార్య కుమార్తె ముగ్గురు ఆత్మహత్య ఉదాహరణ అని, ప్రభుత్వం ప్రజలకు రూపాయి ఇచ్చి వారి వద్ద నుంచి రూ.100లు లాగేసుకుంటుందని విషయాన్ని ప్రజలకు తెలిపి ఈ రాక్షసుల పాలనకు అంతం సమాయత్వం కావాలని పిలుపు నిచ్చారు. టీడీపీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్‌ను, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అత్యధిక మేజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమానికి మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, గుంటూరు పార్లమెంటరీ పద్మశాలీయ సాధికార సమితి సభ్యులు వంగర పెద లక్ష్మయ్య, వార్డు ప్రధాన కార్యదర్శి జొన్నాదుల నాగమల్లేశ్వరరావు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కూటమికి ఎమ్మార్పీఎస్ మద్దతు బాధాకరం

విశాలాంధ్ర-మంగళగిరి: సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ కూటమికి ఎమ్మార్పీఎస్ మద్దతు ఇవ్వటం చాలా బాధా కరమని మంగళగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్ విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లా డారు. దళితులలో ఎవరు పుట్టాలని కోరుకుంటారనే చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు కారంచేడు, నీరుకొండ దళితులపై హింసాత్మక దాడులు జరిగాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ నిర్మా తగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను, భారతదేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ ను, ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్యలకు ప్రాధాన్యత ఇచ్చిన విషయంను సురేష్ గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, ఎమ్మార్పీ ఎస్ సోదరులు మరోసారి పునరాలోచన చేసి కాంగ్రెస్‌కు మద్దతుగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కురగంటి చిక్కయ్య, మరియదాస్, శివాజీ పాల్గొన్నారు.

18వ వార్డులో సూపర్ సిక్స్ కార్యక్రమం

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు టీడీపీ తాడే పల్లి పట్టణ అధ్యక్షులు వల్లభ నేని వెంకట్రావు సూచనల మేరకు మాజీ పట్టణ అధ్యక్షులు ఇట్టా పెంచల య్య ఆధ్వర్యంలో ఇంటింటికి సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి మంగళగిరిలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నారా లోకేష్‌ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే అమలుచేసే సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రతి ఇంటికి ఏడాది మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అందుతాయని వివరించారు. టీడీపీ, జనసేన, బీజేపీ అధికారంలోకి వస్తేనే ప్రతి కుటుంబానికి సంక్షేమం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్ నిలిమదేవి, కంభం సాయిచంద్, కె.నాగలక్ష్మి, రాజేశ్వరి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు :రంజాన్ మాసం సందర్భంగా ఖాసీం షరీఫ్, మస్తాన్‌వలి, చిన్న మస్తాన్‌వలి, షేక్ గౌస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గుంటూరులోని మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలి గృహంలో గురువారం నిరుపేదలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. తొలుత మత పెద్దల చేత దువా చేయించారు. అనంతరం వారి చేతులు మీదుగా నిరుపేద కుటుంబాలకు తోఫాను అందజేశారు. ఈ కార్యక్రమ ంలో ముఫ్తీ జావీద్, అమీర్, జంషీద్, లింగంశెట్టి ఈశ్వరరావు, భవాని, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన, బీజేపీ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : నేడు (శుక్రవారం) ఉదయం 11 గంటలకు గంగానమ్మపేటలోని యం.కన్వెన్షన్ హాలులో తెనాలి పట్టణ 5వ క్లస్టర్ పరిధిలోని 1,2,3,4,5,6 &38,39,40 వార్డుల క్లస్టర్ ఇన్‌ఛార్జ్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్‌కన్వీనర్లు, వార్డుకౌన్సిలర్లు, ముఖ్యనేతలతో ఆత్మీయ సమావేశం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశానుసారం ఈ ఆత్మీయ సమా వేశం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఆలపాటి, తెనాలి అసెంబ్లీ ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌లు పాల్గొంటారని పేర్కొ న్నారు. సమావేశంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

రేపు రన్ ఫర్ జీసస్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: క్రీస్తు పునర్ధాన దినాన్ని పురస్క రించుకొని మానవాళి శాంతి సమాధానం సుఖ సంతోషాలతో మను గడ సాగించాలనే ఉద్దేశంతో ఆరాధన క్రిస్టియన్ టీవీ ఛానల్ ప్రోత్సాహ ంతో దేశవ్యాప్తంగా ఈనెల 30వ తేదీన నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్య క్రమం గుంటూరు పట్టణంలో నిర్వహిస్తున్నట్లు రన్ ఫర్ జీసస్ కోఆర్డినే టర్, సెయింట్ మాథ్యూస్ వెస్ట్ పారిస్ పాస్టర్ రేవ. జి సతీష్ బాబు తెలియజేశారు. గురువారం స్థానిక వెస్ట్ పారిష్ చర్చ్ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమం శనివారం ఉద యం 6 గంటలకు వెస్ట్ పారిస్ చర్చి నుండి ప్రారంభమై నగరంపాలెం, కలెక్టరేట్, ఎన్టీఆర్ స్టేడియం, లక్ష్మీపురం మీదుగా నార్త్ పారిష్ చర్చి దగ్గర ముగిస్తుందని తెలిపారు. ఏఈఎల్‌సీ సినడ్ బిషప్ రైట్ రేవ ఎస్.జె.బాబురావు, బొలేద్దు మాథ్యూస్, నెల్సన్, జాన్ పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ లేని నర్సింగ్ హోమ్‌లపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గుంటూరు వారి నుంచి రిజిస్ట్రేషన్ లేకుండా సేవలందిస్తున్న ప్రైవేట్ క్లినిక్‌లు, నర్సింగ్ హోమ్‌లు, డెంటల్ క్లినిక్, ప్రైవేట్ ఆసుపత్రు లుపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొర్ర విజయలక్ష్మీ గురువారం పేర్కొన్నారు.

113 తాళ్ళూరులో చైతన్య గోదావరి బ్యాంక్ సదుపాయం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: గుంటూరు జిల్లా ఫిరంగి పురం మండల పరిధిలోని 113తాళ్ళూరు గ్రామ ంలో ఏర్పాటు చేసిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ కార్యాలయాన్ని ఆ సంస్థ శాఖ చైర్మన్ టి.కామేశ్వరావు గురువారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గ్రామ రైతులు, ప్రజలు, ప్రాంత ప్రజలు నాయకులు అభిప్రాయల మేరకు 113తాళ్ళూరు గ్రామ ంలో శాఖ బ్రాంచ్ సౌకర్యం కల్పించినట్లు చైర్మన్ వెల్లడించారు. ఈ సదుపాయాన్ని రైతులు సద్విని యోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఆ బ్యాంకు శాఖ జనరల్ మేనేజర్‌లు డా.బి.వి. రమణరావు, పి.మారుతీ రామ్, రీజనల్ మేనేజర్ చిరుమామిళ్ళ శ్రీనివాస్, 113 తాళ్ళూరు శాఖ బ్రాంచ్ మేనేజర్ జె.దుర్గాప్రసాదు, రైతులు, పాల్గొన్నారు.

ఓటర్లలో ఆత్మవిశ్వాసం నింపడానికే సీఐఎస్ఎఫ్ బలగం

విశాలాంధ్ర-తెనాలి : సామాన్య ఓటర్లలో ఆత్మ విశ్వా సం నింపటానికి సంఘ విద్రోహుల ఆట కట్టించడా నికే తెనాలి గ్రామీణ పోలీసులు తమ పరిధిలోని గ్రామాలలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాలతో సీఐఎస్ఎఫ్ కవాతు నిర్వహించారు. తాలూక ఎసై కోటేశ్వరరావు మాట్లాడుతూ తెనాలి డీయస్పీ యం.రమేష్ ఆదేశాలతో తెనాలి రూరల్ మండలంలో 2024 ఎలక్షన్ దృష్టిలో ఉంచుకొని జాకీర్ హుస్సేన్ నగర్ హాఫ్‌పేట, ఖాజీపేట, ఎరుకలపూడి గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించామని ఆసాంఘికశక్తుల బెదిరింపులు ప్రలోభాలకు గురి చేసే వారి వివరాలు నిర్భయంగా తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైంది



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సంక్షేమ పాలన అంటూ మసిబూసి మారెడుకాయ చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని జనం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కంభం ఆనంద్‌కుమార్ హెచ్చరించారు. గురువారం ఏసీ కళాశాల ఎదు రుగా ఉన్న అంబేడ్కర్ భవనం నందు కంభం ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో 'ఆత్మ గౌరవ సభ' నిర్వహించారు. కంభం ఆనంద్‌కుమార్ మాట్లా డుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలుపై వైసీపీ ప్రభుత్వం కపట ప్రేమ ఒలకబోస్తు ందని ఎద్దేవా చేశారు. ఎస్సీలకు అందాల్సిన నిధులు ప్రభుత్వం దారిమళ్ళించి ందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నాలుగున్న సంవత్సరాల కాలంలో కనిపించ కుండా మళ్ళీ ఇప్పుడు ఎన్నికల సమయంలో ఏసీ బస్సులో వచ్చి మాయ చేసేం దుకు వస్తున్నారని పేర్కొన్నారు. మన రాష్ట్ర అభివృద్ధి ఏ పార్టీతో సాధ్యమవు తుందో ఆ పార్టీకే ఓటు అనే ఆయుధం ద్వారా మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. జనం పార్టీ జాతీయ అధ్యక్షులు రవిబాబు, పాల్గొన్నారు.